

చందుర్తి: ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు





చందుర్తి: ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు

# రామన్న ప్రచారానికి బ్రహ్మరథం

- కథలాపూర్, చందుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలు, రుద్రంగి, కోనరావుపేట, వేములవాడలో రోడ్‌షోలు విజయవంతం
- దారిపొడవునా కేటీఆర్‌కు ఘన స్వాగతం
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు



చందుర్తి: ప్రజా ఆశీర్వాద సభలో అభిమానులు అందించిన ఖడ్గంతో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పక్కన చల్మెడ

వేములవాడ/కోనరావుపేట/చందుర్తి/రుద్రంగి, నవంబర్ 15: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బుధవారం నిర్వహించిన ప్రచారం విజయవంతంమైంది. రామన్న ప్రచారానికి పార్టీ శ్రేణులు, అన్నివర్గాల ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. కథలాపూర్, చందుర్తిలో నిర్వహించిన ప్రజాశీర్వాద యాత్రలకు వేలాదిగా తరలిరాగా, రుద్రంగి, కోనరావుపేట, వేములవాడలో రోడ్ షోలకు తండోపతండాలుగా తరలివచ్చి అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. కాగా, గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి గురించి చెబుతూనే.. మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలను మంత్రి రామన్న ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**పర్యటన సాగిందిలా..**

మంత్రి కేటీఆర్ పర్యటన నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. మధ్యాహ్నం 2 గంటలకు రుద్రంగి చేరుకున్న మంత్రి కేటీఆర్ 30నిమిషాలపాటు రోడ్‌షోలో పాల్గొన్నారు. 2.45గంటలకు చందుర్తి మండలంలోని మల్యాల ప్రజా ఆశీర్వాద సభకు చేరుకున్న అనంతరం, దాదాపు 40నిమిషాలకు పాటు ఉన్నారు. 3.15గంటలకు అక్కడి నుంచి బయలుదేరి, 3.50 గంటలకు కోనరావుపేటకు చేరుకున్నారు. 4.20 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి, 5గంటలకు వేములవాడకు చేరుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి ఇంట్లో టీ బ్రేక్ తర్వాత, 5:40గంటలకు రాజన్న ఆలయం ముందు గల పాత ఆంధ్రా బ్యాంకు వద్ద రోడ్‌షోకు హాజరయ్యారు. 6.30 గంటలకు అక్కడి నుంచి సిరిసిల్లకు బయలుదేరివెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ పట్టణ డైరెక్టర్ నామాల ఉమ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, దరువు ఎల్లన్న, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**మంత్రి కేటీఆర్ వాహనం తనిఖీ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వాహనాన్ని పోలీసులు బుధవారం తనిఖీ చేశారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో నిర్వహించిన ప్రజ ఆశీర్వాద సభ ముగించుకొని రుద్రంలో నిర్వహించే రోడ్ షోకు వస్తుండగా రుద్రంగి చెక్‌పోస్టు వద్ద మంత్రి కేటీఆర్ వాహనంతో పాటు కాన్వాయ్‌ని ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి మంత్రి కేటీఆర్ పోలీసులకు సహకరించారు.

- రుద్రంగి మండలంలో నిర్వహించిన రోడ్‌షోలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, ఏఎంసీ వైస్‌చెర్మన్ కంటెరెడ్డి, ఎంపీటీసీ మంచె లావణ్య, కోఆప్షన్ సభ్యురాలు జమీలాబేగం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు తీగల వెంకటేశ్వరరావు, గంగం మహేశ్, కొమురె శంకర్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, మరిగడ్డ సతీశ్, ఆకుల భూమక్క, అంబటి రాములు, కాదాసు లక్ష్మణ్, దుబ్బ రవి, దాసరి గంగారాజం, గొళ్లెం నర్సింగ్, ఉప్పులూటి గణేశ్, గెంటె ప్రశాంత్, బోయిని చంద్రయ్య, మంచె రమేష్, కర్ణవత్తుల దేవేందర్, మోతె నర్సయ్య, గడ్డం మహేందర్, బోయ నర్సరెడ్డి, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, అచ్యూత్ పాల్గొన్నారు.
- చందుర్తి మండలం మల్యాలలోని ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహా రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ బైరగోని లావణ్య, సీనియ ర్ నాయకులు చల్మెడ రాజేశ్వరరావు, ఏనుగు మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీ సీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, యువజన విభాగం అధ్యక్షుడు భూక్యా గబ్బర్‌సింగ్, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.
- కోనరావుపేట మండలంలో నిర్వహించిన రోడ్ షోలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ ఎదు రుగట్ల చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, సింగి ల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, మహిళ విభా గం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్, సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ చారి, సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షు లు, కార్యకర్తలు, నేతలు, మహిళలు పాల్గొన్నారు.



కోనరావుపేట: మండల కేంద్రంలో రోడ్‌షోకు హాజరైన ప్రజలు

## పోలీసు అధికారిపై దాడి కేసులో రెండేళ్ల జైలు

గాంధీ చౌక్, నవంబర్ 15: పోలీసు అధికారిపై దాడి చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు ₹2 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2013 జూలై 28న సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్‌లో తబ్లిత్ జమాత్, సున్నీ జమాత్‌కు చెందిన ముస్లింలు రెండు వర్గాలుగా విడిపోయి కొట్లాడుకున్నారు. విషయం తెలియడంతో అప్పటి సీఐ నాగేంద్రాచారి తన సిబ్బందితో కలసి ఘటనా స్థలానికి చేరుకుని గొడవను ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మహ్మద్‌తాజ్ సీఐ పైకి రాయి విసరగా చేతికి గాయమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి మహ్మద్ తాజ్‌ను రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పి.పి.చెలుమల సందీప్ వాదించారు. కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేశ్ తొమ్మిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి శిక్ష విధించారు.

## పుస్తక పఠనంతోనే పరిపూర్ణ వికాసం



అగ్రహారం డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

వేములవాడ రూరల్, నవంబర్ 15: పుస్తక పఠనంతో పరిపూర్ణ వికాసం లభిస్తుందని వేములవాడ అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. పుస్తక పఠనం మానసిక వ్యాయామం లాంటిదని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత సెల్‌ఫోన్, ఇంటర్నెట్, టీవీ, సినిమా వంటి మాధ్యమాలకు బానిసలై పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని కేవలం తమ విద్యా విజ్ఞానాభివృద్ధికి మాత్రమే వాడాలని సూచించారు. గ్రంథాలయాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, పఠానాసక్తిని పెంపొందించడానికి గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు మధు రాజేశ్, మల్లారెడ్డి, రమాదేవి, రాజేశ్, ప్రభాకర్, శ్రీనివాసులు, కరుణ, నారాయణ పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరికీ ఏడాది జైలు

గాంధీ చౌక్, నవంబర్ 15: ఆలయాల్లో చోరీ చేసిన కేసులో ఇద్దరికీ ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2023 జూన్ 29న రగుడు ఎల్లమ్మ ఆలయం, సిరిసిల్ల విశ్వనాథ ఆలయాల్లో చోరీ జరిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన మైలారం ఆశారాములు, బాలె నర్సింహులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం నిందితులిద్దరు తామే నేరం చేశామని అంగీకరించడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు.

## చోరీ అయిన మొబైళ్లు రికవరీ

ఇల్లంతకుంట, నవంబర్ 15: మండలంలో రెండు నెలల క్రితం రెండు ఫోన్లు చోరీకి గురయ్యాయి. దీంతో బాధితులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ సహకారంతో మొబైళ్లను రికవరీ చేశారు. బుధవారం ఎస్ఐ సుధాకర్ బాధితులకు ఫోన్లను అప్పగించారు. చోరికి గురైన ఒక్కొక్క ఫోన్ విలువ ₹15 వేలు ఉంటుంది. కాగా ఫోన్లను తిరిగి ఇప్పించినందుకు బాధితులు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.